సాక్షి చిత్తూరు

ఆదివారం । 9 । జూలై । 2023



ప్రజల గుండె చప్పుడు వైఎస్సార్

వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని శనివారం రోజా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. - 8లో



టీటీడీ వెబ్‌సైట్‌లో ఆలయాల సమాచారం

భక్తుల సౌకర్యార్థం టీటీడీ వెబ్‌సైట్‌లో స్థానిక ఆలయాల సమాచారం అప్‌లోడ్ చేయాలని జేఈఓ వీరబ్రహ్మం ఆదేశించారు. - 10లో

	గరిష్ఠం	కనిష్ఠం
చిత్తూరు	34	25
తిరుపతి	35	25
తిరుమల	31	22
గూడూరు	38	27
నగరి	36	26

న్యూస్‌రీల్

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం



పుత్తూరులో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సెల్వమణి తదితరులు

పుత్తూరు రూరల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని ఫెఫ్సీ అధ్యక్షుడు ఆర్‌కే సెల్వమణి తెలిపారు. శనివారం పట్టణంలోని వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని కొనియాడారు. తండ్రి చూపిన బాటలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తూ రైతులను ఆదుకుంటున్నారని చెప్పారు. వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి, అన్నదాతలకు పెట్టుబడి సాయంతో పాటు ఉచిత విద్యుత్, సున్నా వడ్డీ రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అందిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, ఎంపీపీ మునివేలు, వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, కౌన్సిలర్లు వనిత, హేమలత, జయలక్ష్మి, రాజేశ్వరి, భానుమతి, షకీలా, బాలాజీ, నరసింహారావు, ఏకాంబరం, చిట్టిబాబు, జాన్ కెనడీ, వైఎస్సార్‌సీపీ నాయకులు దిలీప్‌మొదలి, శ్రీనివాసులురెడ్డి, మురళీయాదవ్, మోహన్‌రెడ్డి, మనోజ్, ప్రసాద్, కార్తికేయన్, జయబాబు, ఈశ్వరయాదవ్, చక్రి పాల్గొన్నారు.

సబ్జెక్ట్ కన్వర్షన్ టీచర్లకు కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని సబ్జెక్ట్ కన్వర్షన్ టీచర్లకు శనివారం చిత్తూరులోని డీఈఓ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. డీఈవో విజయేంద్రరావు సమక్షంలో చేపట్టిన ప్రక్రియలో 21 మంది టీచర్లకు గాను ఐదుగురు సబ్జెక్ట్ కన్వర్షన్ పోస్టులకు అంగీకారం తెలిపారు. సూపరింటెండెంట్లు వీజీ రమణ, రామ్‌కుమార్, సిబ్బంది మురళి, గోపాల్, సాయి పాల్గొన్నారు.

మనసు మనసులో మహానేత

జోహార్ వైఎస్సార్ నినాదం మిన్నంటింది.. మహానేతపై అభిమానం ఉప్పొంగింది.. సంక్షేమ ప్రదాతకు యావత్ ప్రజానీకం నివాళులర్పించింది.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని వాడవాడలా ఘనంగా జరుపుకుంది.. బడుగుల బంధువు పాలన చిరస్మరణీయమని కొనియాడింది.. జనం గుండె చప్పుడు వైఎస్సార్ అంటూ నినదించింది.. ఈ క్రమంలోనే జిల్లావ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు విశేషంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు అన్నదానం చేశారు. వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి భారీ ర్యాలీలు చేపట్టారు.

- జిల్లాలో ఘనంగా వైఎస్సార్ జయంతి
- సేవా కార్యక్రమాలతో నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు



బుగ్గఅగ్రహారంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహిస్తున్న మంత్రి ఆర్‌కే రోజా



చిత్తూరు : జోహార్లర్పిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



ఎమ్మెల్సీ భరత్‌కు కేక్ తినిపిస్తున్న ఎంపీ రెడ్డెప్ప



నగరిలో అన్నదానం చేస్తున్న కమిషనర్ వెంకటరామిరెడ్డి

చిత్తూరు అర్బన్ : జిల్లావ్యాప్తంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహానేత అందించిన జనరంజకపాలనను గుర్తుచేసుకున్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శనీయులని కొనియాడారు. వాడవాడలా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఊరూరా పేదలకు అన్నదానాలు నిర్వహించారు.

- జీడీ నెల్లూరు మండలం వెజ్జుపల్లెలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నమస్సుమాంజలి అర్పించారు. పార్టీ నాయకులు అనిత, పూర్ణచంద్రారెడ్డి పాల్గొన్నారు.
- నగరిలో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని మంత్రి ఆర్‌కే రోజా ప్రారంభించారు. అనంతకు ముందు పట్టణంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.
- చిత్తూరులో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీవిగ్రహం, ఎంఎస్‌ఆర్ కూడలిలో అన్నదానం చేశారు. ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రమ్యతో కలిసి జిల్లా పరిషత్ కార్యాలయంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేయర్ అముద మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉద్యోగులతో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.
- బంగారుపాళ్యంలో ఎమ్మెల్యే ఎంఎస్.బాబు ఆధ్వర్యంలో వైఎస్ జయంతిని జరుపుకున్నారు. కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అలాగే 86 మంది పేదలకు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ప్రారంభించారు. పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, కన్వీనర్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.
- కుప్పంలో ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జయంతి వేడుకలను నిర్వహించారు. అలాగే వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం బెంగళూరు నుంచి వచ్చిన పార్టీ నేతలు కుప్పం నియోజకవర్గంలోని పలు మండలాల్లో వైఎస్సార్ విగ్రహాలకు అంజలి ఘటించారు.
- పలమనేరు నియోజకవర్గం వి.కోటలో వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే వెంకటేగౌడ పూలమాలలువేసి నివాళులర్పించారు. పలమనేరు పట్టణంలో మున్సిపల్ చైర్మన్ పవిత్ర ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.
- పుంగనూరులో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా పాల్గొన్నారు.



పలమనేరులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ



పుంగనూరులో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న పెద్దిరెడ్డి



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం, కలెక్టర్, ఆర్టీసీ వైస్ చైర్మన్ తదితరులు



వి.కోట: ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానుల ర్యాలీ



పూతలపట్టు : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తదితరులు

రాజన్న అడుగు జాడల్లో జగనన్న

- పంట నష్టపోయిన రైతులకు పరిహారం
- వైఎస్సార్ బీమాలో అన్నదాతలకు భీమా
- నాలుగో విడత కింద 49,298 మంది లబ్ధిదారులకు రూ.9.93 కోట్లు
- రైతు దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం నారాయణస్వామి



గంగాధరనెల్లూరు (కార్వేటినగరం) : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రైతు బాంధవుడని, ఆయన అడుగు జాడల్లోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తున్నారని డిప్యూటీ సీఎం నారాయణస్వామి కొనియాడారు. శనివారం అనంతపురం జిల్లా కల్యాణదుర్గం నుంచి ముఖ్యమంత్రి కంప్యూటర్ బటన్ నొక్కి వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద రాష్ట్రస్థాయిలో నాలుగో విడత నిధులను విడుదల చేశారు. జీడీ నెల్లూరు మండలం పాపిరెడ్డిపల్లెలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో కలెక్టర్ షణ్మోహన్, చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద, ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రైతు సంక్షేమానికి వైఎస్సార్ విశేషంగా కృషి చేశారన్నారు. ఉచిత విద్యుత్, జలయజ్ఞం, రుణమాఫీతో అన్నదాత అభ్యున్నతికి పూర్తి సహకారం అందించారని తెలిపారు. తండ్రి బాటలోనే ముఖ్యమంత్రి జగనన్న సైతం వ్యవసాయాన్ని పండుగ చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. విప్లవాత్మకైన సంక్షేమ పథకాలతో అండగా నిలుస్తున్నారని వెల్లడించారు. అందులో భాగంగానే పంట నష్టపోయిన రైతులకు వైఎస్సార్ బీమా కింద పరిహారం చెల్లిస్తున్నారని వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ 2022 ఖరీఫ్‌లో ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న పంటలకు సంబంధించి 49,298 మంది రైతుల ఖాతాల్లో రూ.9.93 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. ఆర్‌బీకేల ద్వారా రాగులను ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ వైఎస్సార్ జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆర్టీసీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ఉచిత విద్యుత్ ఫైల్‌పై తొలి సంతకం చేశారని గుర్తుచేశారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ జోనల్ చైర్మన్ శైలజారెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగనన్న వ్యవసాయాన్ని పండుగలా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులైన రైతులకు మెగా చెక్కు అందించారు. కార్యక్రమంలో జెడ్పీ స్థాయీ సంఘం చైర్‌పర్సన్ భారతి, ఉద్యాన, పశుసంవర్ధకశాఖ అధికారులు కృష్ణ, మధుసూదన్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఎల్‌డీఎం హరీష్, ఎంపీపీ అనిత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, చిన్నమరెడ్డి, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ బాలసుబ్రమణ్యరెడ్డి, తహసీల్దార్ ఇన్బనాథన్, ఎంపీడీఓ శ్రీదేవి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి రుణపడి ఉంటా



రైతుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారు. మా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారు. నా రెండు ఎకరాల పొలంలో వేసిన వేరుశనగ పంట దెబ్బతినడంతో కుంగిపోయా. అయితే వైఎస్సార్ పంట బీమా కింద ఇప్పుడు పరిహారం రావడం ఆనందంగా ఉంది. ముఖ్యమంత్రికి రుణపడి ఉంటా.

– విశ్వనాథయ్య రైతు. పాపిరెడ్డిపల్లె, జీడీనెల్లూరు మండలం

జగనన్నకు కృతజ్ఞతలు



మా నాలుగు ఎకరాల పొలంలో వేరుశనగ , మామిడి, మిరప సాగు చేశాం. గాలివాన బీభత్సానికి పంట పోయింది. ఇప్పుడు బీమా పథకం కింద వేరుశనగకు రూ.4,585 పరిహారం వచ్చింది. దీంతో మాకు కొంత వెసులుబాటు దొరికింది. రైతు సంక్షేమం కోసం పాటు పడుతున్న జగనన్నకు కృతజ్ఞతలు.

– రమ్య, రైతు, నందనూరు, జీడీనెల్లూరు మండలం

పారా మెడికల్ కోర్సులకు దరఖాస్తులు

పుత్తూరు రూరల్: పట్టణంలోని కల్యాణపురంలో ఉన్న శ్రీలక్ష్మీ నారాయణ పారామెడికల్ శిక్షణ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.శైలజ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ మేరకు డీఎంఎల్‌టీ కోర్సుకు 60 సీట్లు, డీఓఏ కోర్సుకు 40 సీట్లు కేటాయించినట్లు వివరించారు. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు అడ్మిషన్‌కు అర్హులన్నారు. ఈ నెల 24వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9440493477 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

క్లుప్తంగా

'సత్యప్రమాణం'గా సెల్‌ఫోన్ దొరికింది!


స్వామి ఎదుట సెల్‌ఫోన్ తీసుకుంటున్న జనార్దన్

చౌడేపల్లె: రాజనాల బండ మహిమతోనే చోరీకి గురైన సెల్‌ఫోన్ దొరికిందని బాధితుడు ఎం.జనార్దన్ తెలిపాడు. శనివారం ఈ మేరకు రాజనాల బండకు చేరుకుని వీరాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు జరిపించాడు. వివరాలు.. మండలంలోని దిగువపల్లె పంచాయతీ సింగిరేపల్లెలో జనార్దన్‌కు చెందిన సుమారు రూ.20వేల విలువైన సెల్‌ఫోన్ జూన్ 27వ తేదీన అపహరణకు గురైంది. ఓ వ్యక్తిపై అనుమానంతో ప్రశ్నించినా ప్రయోజనం లేకుండా పోయింది. పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టించాడు. అనుమానితుడిని రాజనాల బండకు తీసుకెళ్లి సత్యప్రమాణం చేయించాలని పెద్దమనుషులు తీర్మానించారు. ఈ క్రమంలో శనివారం ఉదయం ప్రమాణం చేయించేందుకు బయలుదేరుతుండగా జనార్దన్ ఇంటి ఆవరణలో సెల్‌ఫోన్‌ను ఎవరో పడేసి వెళ్లిపోయారు. ఇదంతా సత్యప్రమాణాలస్వామి మహత్యమేనని రాజనాల బండ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, ఈశ్వరయ్య, మునిరాజా తెలిపారు.

ప్రజల గుండె చప్పుడు వైఎస్సార్


పుత్తూరు : ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడుతున్న మంత్రి రోజా


నగరి : తాగునీటి సరఫరాను ప్రారంభిస్తున్న మంత్రి రోజా

- మెగా మెడికల్ క్యాంపు ప్రారంభోత్సవంలో మంత్రి ఆర్‌కే రోజా

పుత్తూరు రూరల్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కోట్ల మంది ప్రజల గుండె చప్పుడని మంత్రి ఆర్‌కే రోజా కొనియాడారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మంత్రి రోజా ఈ సందర్భంగా వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రోజా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో వైఎస్సార్ అంటే ఒక బ్రాండ్ అన్నారు. వైద్య వృత్తిని చేపట్టినప్పుడు ఒక్క రూపాయికే చికిత్సలందించిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వెల్లడించారు. అందుకే ముఖ్యమంత్రి అధికారంలోకి రాగానే పేదలందరికీ కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. నాడు వైఎస్ ప్రారంభించిన సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా ఎవరూ పక్కన పెట్టలేని పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ముఖ్యమంత్రిగా వైఎస్సార్ 60 నెలల పాలలో 60 ఏళ్ల కీర్తిని గడించారన్నారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని చెప్పారు. వైద్య శిబిరానికి సహకరించిన తిరుపతి ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ డాక్టర్ సునందకుమార్‌రెడ్డి, సీఓఓ శ్రీధర్‌ముని, బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో 1,094 మంది రోగులు సేవలు పొందారు. కార్యక్రమంలో ఫెఫ్సీ ప్రెసిడెంట్ ఆర్‌కే సెల్వమణి, పార్టీ నగరి నియోజకవర్గ పరిశీలకులు మధుసూదనరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఏ.హరి, వైస్ చైర్మన్లు డి.శంకర్, డి.జయప్రకాష్, ఎంపీపీ మునివేలు, వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, ఆలయ కమిటి చైర్మన్లు రమేష్ బాబు, మనోహర్‌రెడ్డి, లారీమోహన్ పాల్గొన్నారు.

రూ.50.40 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం

నగరి : వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని రూ.50.40 లక్షల అభివృద్ధి పనులను మంత్రి ఆర్‌కే రోజా ప్రారంభించారు. అందులో భాగంగా బుగ్గ అగ్రహారం ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ.34.30 లక్షలు వెచ్చించి తాగునీటి సౌకర్యం కల్పించారు. అలాగే నగరి పట్టణంలోని వెటర్నరీ ఆస్పత్రి ఆవరణలో రూ.16.10 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. మూగజీవాల ఆరోగ్యానికి కూడా జగనన్న ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, ఎంపీపీలు భార్గవి, దీప, వెటర్నరీ డీడీలు టి.గోవిందయ్య, మృణాళిని, ఏడీలు ఆర్.వాసు, ఎస్.గురునాథ్, లక్ష్మీపతి, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ లీలామాధవి, పశు వైద్యులు కృష్ణ, శివమూర్తి హేమకుమార్, చైతన్య, వరప్రసాద్, ల్యాబ్ అసిస్టెంట్ దీప, నాయకులు చంద్రారెడ్డి, దయానిధి, రవికుమార్, చంద్రకళ, వేలాయుధం, ఆనంద్‌కుమార్, మురుగ, ఎల్లప్పరెడ్డి, సాయిసంధ్యారాణి, తేన్‌మొళి, ప్రకాష్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని యువకుడి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు


క్షతగాత్రుడు సంతోష్

చిత్తూరు రూరల్ : చిత్తూరు–వేలూరు మార్గంలోని గోపాలపురం జ్యూస్ ఫ్యాక్టరీ వద్ద ట్రాక్టర్ ఢీకొని ఓ యువకుడు మృతి చెందగా, మరో వ్యక్తి గాయపడ్డాడు. వివరాలు.. తవణంపల్లె మండలానికి చెందిన శివాజీ కుమారుడు విజయ్ అలియాస్ వినాయకం(21) గుడిపాల మండలం రామభద్రాపురంలోని అమ్మమ్మ ఇంట్లో ఉంటూ డిగ్రీ చదువుకుంటున్నాడు. శనివారం తిరుపతిలోని మంగళం ప్రాంతానికి చెందిన బంధువు సంతోష్‌తో కలిసి బైక్‌పై గాజులపల్లెకు వెళ్లి తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ప్రమాదంలో విజయ్ అక్కడికక్కడే మరణించాడు. సంతోష్ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని చిత్తూరు జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు. మృతదేహాన్ని పోస్టుమార్టం చేసేందుకు తరలించారు. ఎస్‌ఐ ఉమామహేశ్వర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


విజయ్ మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబీకులు

కీచక టీచర్లపై విచారణ


విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డీఎస్పీలు

వెంకటగిరి: పట్టణంలోని బంగారుపేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులపై తిరుపతి దిశా డీఎస్పీ కాటమరాజు, గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ విచారణ చేపట్టారు. ఈ మేరకు వారు శనివారం బంగారుపేట ఎంపీయూపీ పాఠశాల వద్దకు చేరుకొని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. తిరుపతి దిశా డీఎస్పీ మాట్లాడుతూ బాలికలకు రక్షణ కవచంలా పోక్సో యాక్ట్, దిశా చట్టం అమల్లో ఉన్నాయని, బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే ఎంతటివారికైనా నేరం రుజువైతే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ మాట్లాడుతూ బాలికల పట్ల తమ ఇంట్లో తల్లిదండ్రులు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించాలన్నారు. ఎస్‌ఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సారా విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

చిత్తూరు రూరల్: గుడిపాల మండలం నంగమంగళం బస్టాండు వద్ద సారా విక్రయిస్తున్న ఇద్దరిని శనివారం డీటీఎఫ్ అధికారులు అరెస్ట్ చేశారు. 40 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గీత(33), బెంజిమెన్(40)పై కేసు నమోదు చేశారు. దాడిలో సీఐ మాధవస్వామి, ఎస్‌ఐ మస్తాన్‌వలీ, సిబ్బంది శ్రీనాథరెడ్డి, నాగరాజు, గౌతమ్, కృష్ణవేణి పాల్గొన్నారు.


నిందితురాలి అరెస్ట్ చూపుతున్న అధికారులు

ఆరుగురు గంజాయి విక్రేతల అరెస్ట్


నిందితుల అరెస్ట్ చూపుతున్న డీఎస్పీ సుధాకర్‌రెడ్డి


పట్టుబడిన గంజాయి

పలమనేరు : పట్టణంలోఇ గంజాయి విక్రయిస్తున్న ఆరుగురుని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి తెలిపారు. నిందితుల నుంచి రూ.2,80లక్షలు విలువైన పది కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. శనివారం ఈ మేరకు అర్బన్ పోలీస్‌స్టేషన్ వద్ద నిందితుల అరెస్ట్ చూపించారు. డీఎస్పీ మాట్లాడుతూ గంటావూరు సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం వెనుక కొందరు గంజాయిని విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో సీఐ చంద్రశేఖర్, ఎస్‌ఐ సుబ్బారెడ్డి తమ సిబ్బందితో దాడి చేసి ఓ మహిళతో సహా ఆరుగురుని అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. నిందితులు గుంటూరు జిల్లా శావల్యాపురానికి చెందిన గంట వెంకటేశ్వర్లు(38) అతడి భార్య గంట భాగ్యమ్మ(31) (వీరు ప్రస్తుతం మదనపల్లెలో నివసిస్తున్నారు), పట్టణంలోని రంగాపురానికి చెందిన చిరంజీవి(28), గాంధీనగర్‌కు చెందిన జబ్బార్(39) సూరప్పవీధికి చెందిన యాసీన్(23) మరో మైనర్ బాలుడిగా గుర్తించామని వెల్లడించారు. నిందితుడు వైజాగ్ నుంచి గంజాయి తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ కేసుకు సంబంధించి మరో నలుగురితోపాటు, వైజాగ్ చెందిన కీలక వ్యక్తిని త్వరలోనే అరెస్ట్ చేయనున్నట్లు స్పష్టం చేశారు. దాడిలో పాల్గొన్న క్రైంపార్టీ సిబ్బంది శ్రీనివాసులు, అల్లాఉద్దీన్, ప్రకాష్, అశోక్‌ను అభినందించారు.